## విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



## టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 31-08-2025 | సంపుటి : 11 | సంచిక : 204 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# కుప్పంకు కృష్ణా జలాలను తీసుకువచ్చాం: సీఎం చంద్రబాబు



కుప్పం, ఆగస్టు 30 : నీటి విలువ తెలిసిన పార్టీ టీడీపీ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తశుద్ధి అంటే ఏదైనా సాధ్యమని, ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ టీడీపీ అని ఆయన చెప్పారు. హంద్రీనీవా ఫేజ్-1, 2 లతో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, హంద్రీనీవాతో పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. హంద్రీనీవాతో చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాదని సీఎం చెప్పారు.సీఎం చంద్రబాబు ఇవాళ కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. కుప్పంలో కృష్ణమ్మకు జల హారతి ఇచ్చిన సీఎం.. హంద్రీనీవా కాల్వల విస్తరణ పనుల ద్వారా కుప్పంలో చివరి భూముల వరకు కృష్ణ జలాలు చేరాయని సంతోషం వ్యక్తం చేశారు. పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు. కుప్పానికి రెండేళ్లు ముందుగానే కృష్ణా పుష్కరాలు వచ్చాయన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఇంకా అనేక అంశాలపై మాట్లాడారు. 'రాజకీయం అంటే రౌడీయిజం కాదు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్. పోలవరం-బనకచర్ల పూర్తయితే ఎంతో ఉపయోగం. నదుల అనుసంధానంతో కరవు ఉండదు.. తెలంగాణ నేతలు ఈ విషయాన్ని గ్రహించాలి. వైసీపీ విష వృక్షంగా తయారైంది.. ఏ మంచి పనిచేసినా వైసీపీ దానిపై విష ప్రచారం చేస్తుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకం. పోలవరం-బనకచర్ల పూర్తి చేస్తే కరవు అనే సమస్య ఉండదు. రెండు తెలుగు రాష్ట్రాలకు నదుల అనుసంధానం అవసరం. మంచి పనులు చేస్తుంటే కొందరు అడ్డుకుంటున్నారు. కొందరు విషవృక్షంలా మారి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు. కుప్పంలో రఫ్ఫా రఫ్ఫా రాజకీయం చేయాలనుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఏం జరిగిందో అందరూ చూశారు. దేశానికే అన్నదాతగా కృష్ణా, గోదావరి రైతులు. హంద్రీనీవా నీళ్ల తరలించేందుకు 27 లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేశాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి' అని చంద్రబాబు చెప్పారు.ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా ఉండేదన్న సీఎం చంద్రబాబు.. ఇప్పుడు కుప్పానికి కృష్ణా జలాలను తీసుకువచ్చామని, కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఎన్టీఆర్ భావించారని అది ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. 'నేను ఏ పనిచేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుంది. 2014-19 మధ్య రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వ్యయం చేశాం. వైసీపీ పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. నీళ్లు వస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రతీ చెరువుకు నీరు ఇచ్చే బాధ్యత నాది. వైసీపీ నేతలు గేట్ల సెట్టింగ్ వేసి డ్రామాలాడారు. జగన్ హెలికాప్టర్ ఎక్కేలోపే నీరు ఆగిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యమైన పనులను సాధ్యం చేయడం ఔఆం లెక్క.' అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# చైనా చేరుకున్న ప్రధాని మోదీ.. ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి



బీజింగ్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాఖ సదస్సు లో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. చైనాలో ప్రధాని పర్యటించడం ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. చివరిసారిగా 2018లో ఆయన చైనాలో పర్యటించారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో చైనా, భారత్ బలగాల మధ్య ఘర్షణల అనంతరం మోదీ చైనాలో పర్యటించడం కూడా ఇదే ప్రధమం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల బాదుడుతో విరుచుకుపడుతున్న క్రమంలో మోదీ పర్యటన ప్రత్యేకత సంతరిం చుకుంది .చైనాలో అడుగుపెట్టిన ప్రధానికి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రధాని తన పర్యట నలో భాగంగా ఆదివాం౦నాడు షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సుకు హాజరవ ౖతారు. మధ్యాహ్నం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారు.కాగా, మోదీ చైనా పర్యటన ఇరుదేశాల సంబంధాలలో స్పష్టమైన మలుపు అని చైనా మీడియా, నెటిజన్లు ప్రశ ంసలు కురిపిస్తున్నారు. ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తున్న మోదీ వైఖరిని ప్రశంసిస్తున్నారు.

# తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

## సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్

అనకాపల్లి,ఆగస్ట్30: తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.



# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

## ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా
## అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం
## పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు




కుప్పం,ఆగస్ట్30:రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్ధకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్ట కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిoచిన ఆయన.. పరమ సముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాటలాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్ల వచ్చేనరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్ల తీసుకొచ్చాం.

# ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

## దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
## మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
## మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం
## ఉభయ సభలు సోమవారానికి వాయిదా




హైదరాబాద్,ఆగస్ట్30: తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు.


# సేనతో సేనాని.. సభలో ఆసక్తికర సన్నివేశం..



జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రస్తుతం విశాఖపట్నం వేదికగా జరుగుతున్న జనసేన విస్తృత స్థాయి సమావేశాల్లో పాల్గొంటున్నారు. భవిష్యత్తు కార్యచరణ గురించి పవన్ కల్యాణ్ జనసేన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పవన్ అభిమానులు హాజరయ్యారు ఈ నేపథ్యంలో శనివారం సేనతో సేనాని సభలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. కర్ణాటక నుంచి పలువురు అభిమానులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఆ అభిమానుల నుంచి పవన్ కర్ణాటక రాష్ట్ర అధికారిక జెండాను తీసుకున్నారు. ఆ జెండాను పట్టుకొని కండువాను కప్పుకున్నారు. సేనతో సేనాని సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, తమిళనాడు, కర్ణాటక నుంచి అభిమానులు తరలివచ్చారు.

# శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు.. రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి అత్యావశ్యకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదని, శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని నొక్కిచెప్పారు. అమెరికాతో టారిఫ్ ఉద్రిక్తతలు, ప్రధాన మంత్రి మోదీ చైనా పర్యటనలో నేపథ్యంలో ఇండియా-చైనా సంబంధాలపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని ఆదివారంనాడిక్కడ జరిగిన ఓ జాతీయ మీడియా సదస్సులో రాజ్‌నాథ్ వివరించారు.



1. మన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆత్మనిర్భరత అనేది చాలా ముఖ్యం. మనకు శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యపరంగా యుద్ధం తరహా పరిస్థితి ప్రస్తుతం ఉంది. అమెరికా అధ్యక్షుడు భారత్ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఇండియా రాజీ పడదు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా భారతదేశం రైతులు, చిన్న వ్యాపారులు, దుకాణదారులు, పశువుల పెంపకందారులు, సాధారణ ప్రజానీకం ప్రయోజనాలకు నిరంతరం ప్రాధాన్యతనిస్తుంది. ఇండియా ఎవరినీ శత్రువుగా భావించదు. ఇదే సమయంలో ప్రజల ప్రయోజనాలకు భంగం కలగనీయం.
2. సెల్ఫ్ రిలయెన్స్ అనేది కేవలం అడ్వాంటేజ్ కాదు, అనివార్యం. ప్రపంచం వేగంగా మారుతోంది. కొత్త సవాళు పుట్టుకొస్తున్నాయి. రక్షణరంగంలో ఇతరులపై ఎంతోకాలం ఆధారపడలేం. ప్రస్తుత పరిస్థితుల్లో స్వయం సమృద్ధి ఇటు ఆర్థిక వ్యవస్థకు మన భద్రతకు చాలా ముఖ్యం.
3. భవిష్యత్ యుద్ధ నౌకలన్నీ దేశీయంగానే తయారవుతారు. త్వరలోనే సుదర్శన్ చక్ర డిఫెన్స్ సిస్టంను ఆవిష్కరించనున్నాం.
4.స్వదేశీ డిఫెన్స్ సిస్టమ్‌ల సమర్థత ఏమిటో పహల్గాం ఉగ్రదాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో చాటి చెప్పాం.
5.2014లో రూ.700 కోట్లు ఉన్న రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఇవాళ రూ.24,000 కోట్లకు పెరిగాయి. దిగుమతుదారు నుంచి ఎగువతిదారుగా భారత్ ఎదిగింది.

# సంపాదకీయం

ఆదివారం 31-08-2025

## ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది.వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "వేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న.విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది.

# అల్లు అరవింద్ ఇంట విషాదం

హైదరాబాద్, ఆగస్టు 30, తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు అల్లు అర్జున్? ఆయన చేసిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైన కథాంశం అయితే ఉంటుంది? ఇక తను ఇంతకుముందు చేసిన 'పుష్ప 2' సినిమాతో 1850 కోట్లకు పైన కలెక్షన్లు రాబట్టి యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు. మరి అలాంటి అల్లు అర్జున్ ఇప్పుడు చేస్తున్న సినిమాలతో మరింత ముందుకు దూసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తోంది.



ప్రస్తుతం ఆయన నుంచి వచ్చే సినిమాలు అతని అభిమానులను అలరించడమే కాకుండా యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరిని మెప్పించే ప్రయత్న అయితే చేస్తున్నాయి. కాబట్టి ఆయన చేసే సినిమాల మీద యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరికి చాలా మంచి అంచనాలైతే ఉన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ డైరెక్షన్లో సినిమా చేస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇక పాన్ వరల్డ్ లో ఈ సినిమా మీద అల్లు అర్జున్ భారీ ఆశలైతే పెట్టుకున్నాడుఇక ప్రస్తుతం అల్లు అర్జున్ వాళ్ళ నాన్నమ్మ, అల్లు అరవింద్ వాళ్ల అమ్మ, అల్లు రామలింగయ్య భార్య అయిన అల్లు కనకరత్నం గారు 94 సంవత్సరాల వయస్సు లో వృద్ధాప్య సమస్యలను ఎదుర్కొంటు గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లోనే ఉంటున్నారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో ఈరోజు ఉదయం ఆమె కన్నుమూశారు? ప్రస్తుతం అల్లు అర్జున్ ముంబై లో అట్లీ సినిమాకు సంబంధించిన వర్క్ షాప్ లో బిజి గా ఉన్నాడు?ఇక ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన హైదరాబాద్ కి బయలుదేరాడు. ఇక ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో ఆమె అంత్యక్రియలు నిర్వహించబోతున్నారు? అల్లు రామలింగయ్య గారు లేకపోవడంతో కనకరత్నం గారు చాలా రోజుల నుంచి ఒంటరిగా ఉంటున్నారు. ఆమె చాలా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ గత కొద్ది రోజుల నుంచి హాస్పిటల్ లోనే ఉంటున్నారు.ఆమె ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోవడంతో అల్లు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇక అల్లు అరవింద్ అయితే తన తల్లిని కోల్పోయిన బాధతో తీవ్రమైనగ్ర్భాంతికి గురవుతున్నట్టుగా తెలుస్తోంది? ఇక ఇప్పటికే అల్లు అరవింద్ దగ్గరికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు వచ్చి తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు?

# ఆదుకుంటున్న ఆశ్రయ ఆకృతి

హైదరాబాద్, ఆగస్టు 30, సమాజంలో వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పనిచేస్తున్నాయి. అయితే, వారికి అవసరమైన వైద్యం వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న ఆప్టమ్ ఇండియా సంస్థ సహకారంతో ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ప్రారంభించింది. అన్ని అత్యాధునిక సదుపాయాలతో ఉన్న ఈ క్లినిక్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాల గడప వద్దకే వెళ్లి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలను అందించనుంది.ఈ మొబైల్ క్లినిక్ ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, వినికిడి పరీక్షలు, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం వంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ వినూత్న కార్యక్రమం వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషించనుంది.ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు, ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పేదలు, అవసరం ఉన్నవారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. అలాగే, నిపుణులైన ఈఎన్‌టి వైద్యుల నుంచి సలహాలు, సూచనలు పొందవచ్చు.ఈ సందర్భంగా మాట్లాడిన డి.పి.కె. బాబు "ఒక చిన్నారి వినికిడి శక్తిని పొందినప్పుడు వారి ప్రపంచమే ఎలా మారిపోతుందో ఆశ్రయ ఆకృతిలో మేం చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాల కోసం కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ ఆప్టమ్ ఇండియాతో కలిసి ఈ కలను నిజం చేయడానికి హృదయపూర్వకమైన అడుగు. మా లక్ష్యం కేవలం వినికిడి సమస్యలను గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, వారికి ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకురావడమే" అని అన్నారు.ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ, "అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిపై మాకు నమ్మకం ఉంది. మా 'ఇన్ ఇండియా, ఫర్ ఇండియా' అనే నినాదంతో, మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా, దాదాపు పది లక్షల మందికి పరోక్షంగా సేవలు అందించగలిగాం. ఆశ్రయ ఆకృతితో మా భాగస్వామ్యం ఈ లక్ష్యానికి నిదర్శనం. మా సహకారంతో హైదరాబాద్‌లోని ప్రజలకు మరింత వినికిడి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఈ మొబైల్ క్లినిక్‌తో ఆ సేవలు సమీప జిల్లాలకు కూడా విస్తరించనున్నాయి. ఇది మా సమిష్టి ప్రభావాన్ని పెంచే ఒక ముఖ్యమైన మైలురాయి" అని పేర్కొన్నారు.

# కర్ణాటక-తెలంగాణ మధ్య మరో ట్రైన్

హైదరాబాద్, ఆగస్టు 30, దేశంలో కొత్తగా నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. దీని ద్వారా భారతీయ రైల్వే లైన్లలో కొత్తగా 565 కిలోమీటర్లు చేరనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది. కనెక్టివిటీ, సరుకు రవాణా, ప్రాంతీయ అభివృద్ధిని పెంచే లక్ష్యంతో సుమారు రూ.12,328 కోట్ల విలువైన నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో ఒక కొత్త రైలు మార్గం రానుంది. కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాంలలో మల్టీ-ట్రాకింగ్ పనులు ఉన్నాయి.గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని దేశల్పర్?హాజీపిర్?లూనా, వాయోర్?లఖ్‌పత్ రైలు మార్గం మారుమూల ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. రూ.2,526 కోట్ల అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్ గుజరాత్‌లోని రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కి.మీ, 164 ట్రాక్ కి.మీలుగా వస్తుంది. ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణాను సులభతరం చేయడమే కాకుండా, రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా, కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటలకు కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటకానికి పెద్ద ఊపునిస్తుంది. మొత్తం 13 కొత్త స్టేషన్లు ఈ ప్రాజెక్టులో భాగంగా వస్తాయి. దీని వలన 866 గ్రామాలు, దాదాపు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.ఇక కర్ణాటక-తెలంగాణ రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు రాష్ట్రాల్లో రూ.5,012 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్?వాడి వరకు మూడో, నాల్గో లైన్ ప్రాజెక్టును కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ 173 కి.మీ మార్గం ఐదు సంవత్సరాలలో పూర్తవుతుంది.బీహార్‌లో 53 కి.మీ. విస్తరించి రూ.,156 కోట్ల వ్యయంతో భాగల్పూర్?జమాల్‌పూర్ మూడో లైన్ ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలలో పూర్తవుతుంది. అస్సాంలో రూ.3,634 కోట్ల వ్యయంతో 194 కి.మీ.లను కవర్ చేసే ఫుర్కేటింగ్?న్యూ టిన్సుకియా డబ్లింగ్ ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్లాన్ ఉంది.ఈ ప్రాజెక్టులు కలిసి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 565 రూట్ కిలోమీటర్లను కొత్తగా వస్తాయి. ఈ కొత్త ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రయాణికుల, సరుకు రవాణా సేవలను మెరుగుపరుస్తుంది. ఇది బొగ్గు, సిమెంట్, ఉక్కు, కంటైనర్లు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్స్ తరలింపుకు కూడా సపోర్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టులు ఏటా అదనంగా 68 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించగలవని అంచనా.



# తలనొప్పిగా మారిన యూరియ

హైదరాబాద్, ఆగస్టు 30, తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యూరియా చుట్టూ తిరుగుతున్నాయి. యూరియా సరైన స్థాయిలో సరఫరా కాకపోవడంతో తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సప్లై చేయకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వాస్తవానికి యూరియా సరఫరా చేయడం లేదని బిజెపి పార్లమెంట్ సభ్యుడు చెప్పినప్పటికీ.. గులాబీ పార్టీ మీడియా రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోంది. తన అనుకూల సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఇవేవీ తెలియని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని చెప్పుకుంటున్నారు.స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో యూరియా కొరతను సాకుగా మార్చుకొని.. ఎన్నికల్లో లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి చూస్తోంది. ఇదే అదునుగా ఎరువు కష్టాలకు కారణం రేవంత్ ప్రభుత్వం అని ప్రొజెక్ట్ చేస్తోంది. దానికి తగ్గట్టుగానే కొంతమంది రైతులతో నెగిటివ్ కామెంట్స్ చేయించి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నది.. దురదృష్టవషత్తు ఇలాంటి ప్రచారానికి అడ్డుకట్ట వేసి.. గట్టి కౌంటర్లు ఇవ్వాల్సిన అధికార పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండిపోయింది. భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఎండ కట్టడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలం అవుతూనే ఉంది. ఆ పార్టీ సోషల్ మీడియా ఎప్పటికీ మేల్కొంటుంది.. ఎప్పుడు గట్టి కౌంటర్లు ఇస్తుందో అంతు పట్టకుండా ఉంది.స్థానిక ఎన్నికల ముందు రైతులు పడుతున్న యూరియా కష్టాలు అధికార పార్టీకి ప్రతిబంధకంగా మారుతాయి అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే రైతులకు యూరియా సప్లై చేసింది ఎవరనేది తెలియదు. పైగా తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరిగిపోయిన నేపథ్యంలో యూరియా కు విపరీతమైన డిమాండ్ ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కేంద్రం కావలసిన స్థాయిలో యూరియా సప్లై చేయడం లేదని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజెపి నాయకులు అంటున్నారు. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల యూరియా కొరత నెలకొందని.. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని బిజెపి నాయకులు అంటున్నారు.. అయితే రైతులు మాత్రం యూరియా కోసం ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి.. కావలసిన ఎరువులను తెలంగాణకు తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది ఉండదు. ఒకవేళ ఇదే తీరు కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిభంధకం తప్పదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే కంటే ముందు రేవంత్ ఈ సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది

# బురద రాజకీయం షురూ..

హైదరాబాద్, ఆగస్టు 30, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా క్లౌడ్ బరస్ట్ జరిగింది. మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాలు బాగా ఎఫెక్ట్ అయ్యాయి. అయితే నేతలు వరదలోనూ రాజకీయాలను వెతుక్కుంటున్నారు. ప్రభుత్వ వైఫల్యమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలు రాజకీయ పరమైనవేనని చెప్పాలి. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ అడ్డుకోలేరు. అందులోనూ జలప్రళయాన్ని ఎవరూ ఆపలేరు. అధికారంలో కాంగ్రెస్ ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ ఉన్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టాలంటే అందుకు అనువైన పరిస్థితులుండాలి. రాజకీయ నేతలు ఎవరూ సహాయక చర్యల్లో పాల్గొనరు. వాళ్లు కేవలం ఆదేశాలు జారీ చేయడం మాత్రమే.. కానీ వరదల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమేనని గుర్తుంచుకోవాలి. కానీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మెరుపు వరదలు వెళ్లిపోయాయి. అయితే భారీగా పంట నష్టం జరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఒడిశా వద్ద తీరం దాటడంతో కొంత ఊపిరిపీల్చుకున్నట్లయింది. జాతీయ రహదారులే కొట్టుకుపోయాయి. రైల్వే ట్రాక్ కూడా దెబ్బతినింది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయాలు మానుకుని బాధితులకు అవసరమైన మేరకు సాయం అందించాల్సిన పరిస్థితుల్లో పార్టీ నేతల రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు ఏవగింపును కలిగిస్తున్నాయంటున్నారు. .. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ గోదావరి ఉప్పొంగి భద్రాచలం నీటమునిగింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కూడా చాలా ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. నాడు కూడా రాజకీయ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రులు వరద తగ్గిన తర్వాత మాత్రమే ఆ ప్రాంతాల్లో పర్యటించగలిగారు. వారికి భరోసా ఇవ్వగలిగారు. ఇప్పుడైనా జరిగిన పంట నష్టం అంచనా వేసిన తర్వాత రైతులందరికీ సాయం చేయాలని, నష్ట పరిహారం అందించాలని విపక్షాలు కోరడంలో తప్పులేదు. అంతేకాని భారీ వర్షం కురుస్తున్న సమయంలోనే ప్రభుత్వ వైఫల్యం అంటూ ఎక్స్ లో పోస్టులు పెట్టడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార, విపక్ష పార్టీలు వరదలపై రాజకీయ విమర్శలు మానుకుని బాధితులకు తక్షణ సాయం అందించడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల

## శాసనసభ తీవ్ర సంతాపం

హైదరాబాద్ మాగంటి గోపీనాథ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెడుతూ. ప్రజలకు వారందించిన సేవలు, వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని స్మరించుకున్నారు. సౌమ్యుడు, మితభాషి, ప్రజలతో వారికున్న సత్సంబంధాల వల్లే మూడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. 2014 నేను రెండోసారి ఎమ్మెల్యేగా, మాగంటి గారు తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో శాసనసభలో వారితో కలిసి పని చేశాం. రాజకీయ విధానాల్లో మార్పు వచ్చినప్పటికీ వ్యక్తిగత మిత్రుత్వం, వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదు.విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. 1983 లో ఎన్ టీ రామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. 1985 నుంచి 95 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, ఎన్టీఆర్ విశ్వాస పాత్రుడిగా పనిచేశారు.హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సభ్యుడిగా, వినియోగ దారుల ఫోరం సభ్యుడిగా సేవలు అందించడమే కాకుండా, సినీ నిర్మాతగా కూడా రాణించారు. 2014, 2018, 2023 మూడు సార్లు హ్యాట్రిక్ సాధించిన అతి తక్కువ మంది శాసనసభ్యుల్లో గోపీనాథ్ ఒకరు.జూన్ 8 న గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. నగర ప్రజలకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు. శాసనసభ వారి కుటుంబానికి అండగా నిలబడుతుంది. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అని ముఖ్యమంత్రి సంతాప తీర్మానంలో పేర్కొన్నారు.

### వ్యవసాయ శాఖ కమిషనర్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

హైదరాబాద్,అగ్రికల్చర్ కమిషనర్ కి ఎరువుల సంక్షేమం పైన వినతి పత్రం ఇచ్చిన తరువాత భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కమిషనరేట్ కార్యాలయంలో ధర్నాకి దిగారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎరువుల కొరత సమస్య పైన సరైన వివరాలు అందించి పరిష్కార మార్గాలు చూపించేదాకా కదిలేది లేదని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు భైఠాయించారు.

# సాదాబైనామాలకు లైన్ క్లియర్

హైదరాబాద్, ఆగస్టు 30, సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. జీవో 112ను అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలగనుంది.రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం 2020లో నాటి బీఆర్ఎస్ సర్కార్? జీవో 112ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు కాగా? మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్నుంచి ఈ ప్రక్రియపై విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఎత్తివేస్తూ మంగళవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.సాదాబైనామాల క్రమబద్ధీకరణ - ముఖ్యమైన అంశాలుచాలా ఏళ్ల క్రితం లేదా పూర్వపు రోజుల్లో కొందరు ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పందాలు రాసుకునేవారు. దానిపై సంతకాలు మాత్రమే ఉండాలి. వీటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధికారికంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా ఉండవు. వీటినే సాదాబైనామాలు అంటారు.ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి పలు రకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి అంశాలపై దృష్టిపెట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణను తెరపైకి తీసుకొచ్చింది.ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించాలని నిర్ణయించింది.2014 జూన్ 2వ తేదీ ముందు వరకున్న సాదాబైనామా కొనుగోళ్లను 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా క్రమబద్ధీకరించింది. అప్పట్లో 12.64 లక్షల దరఖాస్తులు అందాయి. వెరిఫికేషన్ తర్వాత 6 లక్షలకుపైగా దరఖాస్తులకు ఆమోదముద్ర పడింది.ఇక సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం మరోసారి అంటే,,, 2020 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జీవో 112ను ఇచ్చింది. 2020 లో ప్రభుత్వం విధించిన గడువులోగా 9 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి.నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో 112ను సవాల్ చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు.పిల్ పై విచారించిన న్యాయస్థానం? ధరణి చట్టంలో నిబంధన లేకుండా క్రమబద్ధీకరణ చేపట్టడం సరికాదంటూ 2020 నవంబరు 11న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి సాదాబైనామాల ప్రక్రియకు బ్రేక్ పడగా? విచారణ కొనసాగుతూ వచ్చింది.ఆర్వోఆర్ చట్టం- 1971 రద్దు కావటంతో పాటు కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున ఈ స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ?. 2014కు ముందు 12 ఏళ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వాదించారు. ప్రస్తుతం కొత్తగా భూ భారతి చట్టం తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏళ్లపాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం?గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలిగినట్లు అయింది.ఈ తీర్పుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పందించారు. ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని చెప్పారు. సన్న, మధ్య తరగతి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచామని చెప్పారు.సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

## సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్...

హైదరాబాద్, ఆగస్టు 30,తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమిషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే..పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమిషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమిషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమిషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమిషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

## తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం

**కామారెడ్డిలో 77 వేల ఎకరాలు**

హైదరాబాద్ తెలంగాణలో గత మూడు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. గత మూడు రోజులుగా మెదక్, కామారెడ్డి,ఆదిలాబాద్,నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి.జనజీవనం అస్తవ్యస్థమయ్యింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు తెగిపోతున్నాయి. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది.రైతులు తీవ్రంగా నష్టపోయారు.భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29 ప్రాథమిక రిపోర్ట్ విడుదల చేసింది వాతావరణ శాఖ. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జిల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా లక్షా 43 వేల 304 మంది రైతులు నష్టపోయారని వ్యవసాయశాఖ అంచనా వేసింది.అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77 వేల394 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21 వేల276 ఎకరాలు, నిజామాబాద్‌లో 18 వేల 417 ఎకరాలు, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి.ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల,ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల ,పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు,సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి.జిల్లాల వారీగా చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది.

# క్లీన్.. గ్రీన్..అండ్ కట్

హైదరాబాద్, ఆగస్టు 30, మానవాళి మనుగడకు చెట్లు చాలా ముఖ్యం..హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్ గా మారిపోయింది..హైదరాబాద్ శివారు ప్రాంతంలో కూడా అభివృద్ధి చెందడంతో అక్కడ కూడా పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి..కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో చెట్లు నరికేస్తున్నారు..ఇప్పుడు ఇక్కడా అదే జరుగుతోంది..నగర శివారు ప్రాంతం? శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔఊ44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అందుకే రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే నగరం కాలుష్యకారకాలతో నరకంగా మారింది. కనీసం శివారు ప్రాంతాలైనా చెట్లతో మంచి ఆరోగ్య వాతావరణంతో కనిపిస్తుండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందంటున్నారు స్థానికులు. అభివృద్ధి పేరుతో ఇష్టారీతిన ప్రకృతి విధ్వంసం జరుగుతోందని, రోజూ ఈదారిన వెళ్తుంటే?ఆచెట్లు ఎంతో ఆహ్లాదకరంగా కనిపించేవని, చల్లటి గాలిని ఇస్తూ ఆరోగ్యానికి రక్షణ కవచంలా ఉన్న ఈచెట్లు కనుమరుగైపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇంత హడావుడిగా ఎందుకు నరికేస్తున్నారంటే..ఔఊ 44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ ఏడు కిలోమీటర్ల వరకు రోడ్డు విస్తరణ ఉంది.. 40 అడుగుల ఉన్న రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మారుస్తున్నారు..అందుకే ఈనరికివేత. ఒకేఅభివృద్ధి ముఖ్యమే కానీ, చెట్లను కాపాడడం అంతకుమించి ముఖ్యం..వేసవికాలం, వర్షాకాలంలో చెట్లు మనిషికి ఎంత ఉపయోగపడతాయో అందరికి తెలుసు. అలాంటి చెట్టును నరికితే భవిష్యత్ ఎంత భయంకరంగా ఉంటుందో కూడా తెలుసు అయినా సరే అధికారులు చాలా ఈజీగా నరికేసుకుంటూ పోతున్నారు. చెట్టును తొలగించడం తప్పనిసరైతే..నరకడం కంటే లేటెస్ట్ టెక్నాలజీతో మరోచోట వాటిని తరలించి బతికించొచ్చు కదా అన్నది.నరుకుతున్న చెట్లు ఇప్పటివి కావు. పాతిక ముప్పైఏళ్ల వయసున్నవి. ఇలాంటి చెట్లు పెంచాలంటే మరో పాతికేళ్లు ఆగాలి. కానీ వాటిని చిటికెలో నరికేస్తోంది మన అధికార గణం. చెట్లను నరికేందుకు ఖీడః డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ను కన్సల్ట్ అయింది. అక్కడ్నుంచి పర్మిషన్ కూడా ఇచ్చారని చెబుతున్నారు అధికారులు.అటవీశాఖ రెండు వైపులా పరిశీలించి ట్రీ ప్రొటెక్షన్ కమిటీకి సిఫార్సు చేశామని. ట్రీ ప్రక్షన్ కమిటీ ఇన్స్పెక్షన్ చేసి ట్రాన్స్ లొకేషన్ ద్వారా చెట్టుని వేరేచోట నాటడం, రిటెన్షన్ అంటే చెట్టును ఎక్కడ ఉందో అక్కడే ఉంచడం, ట్రీ ఫెల్లింగ్ అంటే చెట్టుని పూర్తిగా తొలగించడం లాంటి వాటికి అనుమతులు కూడా ఇచ్చింది. అయితే కొన్నింటిని ఒకచోటు నుంచి వేరే చోటకి తరలించినా బతకవనీ, అన్నిరకాలుగా చెక్ చేశాకే వీటిని తొలగిస్తున్నామంటోంది అటవీశాఖఅధికారులు అంతా ప్రాపర్‌గానే చేస్తున్నట్టు కనిపిస్తున్నా..ఇక్కడ చూస్తే మొత్తం తొలగిస్తున్నారు తప్ప, ట్రాన్స్ లొకేషన్ లాంటి చర్యలు అధికారులు తీసుకోవడంలేదంటున్నారు స్థానికులు. ఎంతో ఏపుగా పెరిగిన చెట్లను మరోచోటకు తరలించకుండా ఇష్టారీతిన తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో పృకృతి విధ్వంసం చేస్తే భవిష్యత్ అంతా భయంకరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# కబ్జాకు గురవుతున్న కార్పొరేషన్ భూములు

హైదరాబాద్, ఆగస్టు 30, రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే తాటికాయ అంత అక్షరాలతో గతంలో బోర్డులు పాతిన చోటనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఆ స్థలాల్లో నిర్మాణాలకు యథేచ్ఛగా అధికారులు అనుమతులు జారీచేయడం కోసమెరుపు. ఇలా రూ.300 కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు అంచనా. ఏ పార్టీ అధికారం ఉంటే ఆ జెండా కింద పనిచేస్తున్న తాజా, మాజీ నేతలే అసలు పాత్రధారులు, సూత్రధారులని స్థానికులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బడంగ పేట్ కార్పొరేషన్ ప్రస్తుతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటి. ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో కార్పొరేషన్ గా ప్రస్తుతం పేరుగాంచింది. కార్పొరేషన్ కు ఇరువైపులా ఆదిభట్ల, తుర్కయంజాల్, జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీ లు, మీర్ పేట్ కార్పొరేషన్ తో పాటు హస్తినాపురం, బీఎన్ రెడ్డి, వనస్థలిపురం, రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి.గతంలో సరూర్ నగర్ మండలంలో తొమ్మిది పంచాయతీలు నాదర్ గుల్, కుర్మలాగూడ, అల్మాస్‌గూడ, గుర్రంగూడ, మామిడిపల్లి, బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్, సుల్తాన్ పూర్, బాలాపూర్ అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం బాలాపూర్ మండలం పరిధిలో కార్పొరేషన్ ఉంది. సమీపంలోనే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫ్యూచర్ సిటీ,జిల్లా కలెక్టర్ కార్యాలయం, టాటా ఎయిర్ స్పేస్, టీసీఎస్ లాంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కంపెనీలు, పలు విద్యాసంస్థలు, వృత్తి విద్యాకేంద్రాలు, ప్రముఖ కార్పొరేట్ దవాఖానాలు, అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి.దీంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. 2013లో అన్ని పంచాయతీలను కలిపి ప్రభుత్వం బడంగ్పేట్ నగర పంచాయతీని ఏర్పాటు చేసింది. అప్పటినుంచి ప్రాంత అభివృద్ధికి బీజం పడిందనే చెప్పవచ్చు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అనంతరం నగరపంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీ,కార్పొరేషన్ గా రూపాంతరం చెందింది. బడంగ్పేట్ కార్పొరేషన్ లో 32 డివిజన్లు ఉండగా 300కు పైగా కాలనీల లో దాదాపుగా 2 లక్షల పైగా జనాభా ఉంది. దీంతో ఈ ప్రాంతమంతా నలువైపులుగా శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోవడం తో ఇక్కడ రియల్ వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరజిల్లుతుంది. కార్పొరేషన్ లో గజం స్థలం ప్రాంతం బట్టి రూ.50వేల నుంచి రూ.లక్షకు పైగానే ధర పలుకుతుండటంతో అక్రమార్కుల కన్ను కార్పొరేషన్ లోని ప్రభుత్వ స్థలాల పై పడింది. తాజా మాజీలు, అధికార పలుకుబడి ఉన్న వాళ్లంతా తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి యథేచ్ఛగా పార్కు స్థలాలను చెరబట్టి రియల్ వ్యాపారాలకు తెరలేపుతున్నారు. పదేళ్ల నుంచి కార్పొరేషన్ 70వేల గజాలకు పైగా పార్క్ స్థలాలు అన్యాకాంతమయ్యాయి అంటే అతిశ యోక్తి కాదు. వాటి విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.300కోట్లకు పైగా ఉండటం గమనార్హం. ఇందులో విచిత్రం ఏమిటంటే కంచె చేను మేస్తే అనే చందంగా అధికారులు అక్రమార్కులకు ఉతమిస్తూ వారి అక్రమాలకు వంత పాడటం విశేషం. ప్రభుత్వ అనుమతితో వెంచర్లు విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీ హాల్లో నిర్మిస్తే నిర్మాణదారులు నిబంధన ప్రకారం ప్రజాప్రయోజనాల కింద 10శాతం భూమిని పంచాయతీ, మున్సిపాలిటీ,కార్పొరేషన్ పేరిటా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అట్టి స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని భవిష్యత్తులో ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పార్కులు, కమ్యూనిటీ కేంద్రాలు,వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారు. అయితే బడంగ్ పేట కార్పొరేషన్ లో ప్రజా అవసరాలకు వదిలిన ఓపెన్ ల్యాండ్ అంతా భూతద్దం పెట్టి వెతికిన అంగుళం జాగా కూడా కనపడదు.ఆ జాగా అంతా ప్రస్తుతం కాగితాలకు మీదనే ఉంది....క్షేత్రస్థాయిలో చూస్తే అట్టి ఓపెన్ ల్యాండ్ అంతా నిర్మాణాలను వెలిశాయి.ప్రజా అవసరాలకు వదిలిన 10శాతం భూములను రియల్ మాఫియా కబంధహస్తాల్లో చేరాయి. కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో ప్లాట్లు కొని ఇల్లు నిర్మించుకున్న కాలనీవాసులు అన్యకాంతమైన 10శాతం పార్కు స్థలాల కబ్జాలను కాపాడాలని అధికారులకు మొరపెట్టుకుంటే.... కార్పొరేషన్ అధికారులే వారి వైపు జాలిగా చూస్తూ వింత సమాధానాలు చెబుతున్నారు.

## టీఆర్ నెంబర్ తో చలాన్లకు చెక్

నిజామాబాద్, ఆగస్టు 30, తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు.కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు.పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

## యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకుల మెరుపు ధర్నా

హైదరాబాద్ ,వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు శనివారం మెరుపు ధర్నా నిర్వహించారు. యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించి ఇప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ తరువాత అగ్రికల్చర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు.శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభ వాయిదా అనంతరం హరీశ్ రావు, కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి అసెంబ్లీ ఆవరణం నుంచి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి యూరి యా కొరతను నిరసిస్తూ ర్యాలీగా వెళ్లారు. యూరి యా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బయటకు వచ్చి యూరి కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు, నేతలు ఆందోళనకు దిగారు.యూరియా కొరత ఎప్పుడు తీరుతుంది రైతులకు పూర్తిస్థాయిలో యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఇక్కడినుంచి కదలబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఆందోళనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు రోడ్లెక్కి ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆందోళన ఉధృతం కావడం తో పోలీసులు జోక్యం చేసు కొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావులతో పాటు పలువురిని అదుపు లోకి తీసుకున్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి.

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్,ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, వారి ఆర్థిక అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని 24 మందికి రూ.15,69,189లు, విజయవాడ రూరల్ మండలంలోని 11 మందికి రూ.5,40,302లు తాజాగా మంజూరయ్యాయి. మరొకరికి రూ.2.25లక్షల లెటర్ ఆఫ్ కెడిట్ (ఎల్.ఓ.సి) మంజూరైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1096 మందికి రూ.8.29 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. చెక్కులను, సీఎం చంద్రబాబు గారి సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

విజయవాడ, ఆగస్టు 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# చెన్నై, హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్...

విజయవాడ, ఆగస్టు 30,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి. హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి. ఈ

## అమరావతి నుంచి కొత్త లైన్లు

మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఆం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది. ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది. హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్- బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

విశాఖపట్టణం, ఆగస్టు 30, ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది. పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

# వైసీపీ ఉక్కు రాజకీయం



విశాఖపట్టణం, ఆగస్టు 30, ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది. చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు. ఇక వారికి మిగిలింది వైజాగ్ స్టీల్ ప్లాంట్. కూటమి నేతల అస్పష్ట ప్రకటనల మధ్య స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విపక్షాలు ఉద్యమిస్తే కచ్చితంగా ప్రజలు మద్దతు వారికి ఉంటుంది. మరి ఇలాంటి అవకాశాన్ని వైసిపి ఏ మాత్రం వాడుకుంటుందో చూడాలి అంటున్నారు ఎనలిస్ట్ లు.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

ఒంగోలు, ఆగస్టు 30, దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగదారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా సోమవారం జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు. ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. ''భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి'' అని సంజయ్ ఖన్నా అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు. బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన" అని ఆయన పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు. 2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో, బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యేలకు పవన్ వార్నింగ్

## నివేదికలు ముందు పెట్టిన జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 30, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సర్వే చేయించినట్లు తెలిసింది. కొందరి ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోఫణలు రావడంతో ఈ సర్వేను నిర్వహించారు. విశాఖలో జరిగిన పార్టీ ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వారి పనితీరును ఆయన వారి ముందుంచారు. అధికారంలోకి వచ్చి ఏడాది అయిన తర్వాత జనసేన పార్టీ ఎమ్మెల్యేల పెర్ ఫార్మెన్స్ ను అంచనా వేశారు. గత కొంతకాలంగా జనసేన ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని విషయాల్లో అంటే మద్యం, ఇసుక వంటి విషయాల్లో తలదూర్చడంతో పాటు కొన్ని కాంట్రాక్టుల పనుల్లో ఎమ్మెల్యేలు చేతివాటం ప్రదర్శించడం వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విశాఖలో మూడు రోజుల పాటు జరగనున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో మొదటి రోజున ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమై నియోజకవర్గాల్లో జరుగుతన్న అభివృద్ధి పనులను గురించి, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు జనసేన క్యాడర్ తో ఎమ్మెల్యల సంబంధాల గురించి కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ముఖ్య కార్యకర్తలు అసంతృప్తిగా ఉండటాన్ని గుర్తించిన పవన్ కల్యాణ్ వారిని దూరం చేసుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీకే నష్టమని ముఖం మీదనే తేల్చి చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు దూకుడు తగ్గించుకోవాలని హితవు పలికినట్లు సమాచారం. మరొకవైపు తాను ఎమ్మెల్యేలకు ర్యాంకులు ఇస్తానని, ర్యాంకుల్లో దిగువ స్థాయి ఉన్న ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలగాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సొంతం ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యేకు చెప్పినట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు కూటమి నేతలను కూడా కలుపుకుని పోవాలని, గ్రూపులను కట్టవద్దని కొద్దిగా కటువుగానే హెచ్చరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తాను ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ఆ సమయానికి ఎమ్మెల్యేలు సెట్ కావాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది.

# శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర..

నెల్లూరు, ఆగస్టు 30,నెల్లూరు,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడింది. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్ కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెరోల్ కు సంబంధించి సిఫార్సు కూడా చేసిన సంగతి తెలిసిందే. అయితే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణలో తేలనుంది. అయితే కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు. శ్రీధర్ రెడ్డిని హత్యచేస్తే డబ్బే డబ్బు అంటూ మద్యం మత్తులో మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఆ వీడియోలో ఎవరి పేర్లు వినిపించలేదు. దీనిపై కోటంరెడ్డి అనుచరులు మాత్రం వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారని చెబుతుండటంతో సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా స్పందించారు. ఈ వీడియో విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర చేసిందెవరు? వారి ప్లాన్ వెనక ఉన్నదెవరు? అన్నదానిపై దర్యాప్తు చేస్తామని అంటున్నారు. మద్యం మత్తులో హత్య ప్రణాళికపై చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ లను పట్టుకుంటే తప్ప అసలు విషయాలు తెలియవు. ఆయన కోరితే భద్రత కల్పిస్తామని చెప్పారు.

# కార్పొ'రేట్' వైద్యం.. సంక్షోభంలో ఆరోగ్యం..పట్టించుకునే వారెవరు?



వైద్యో నారాయణో హరి అంటారు. అంటే వైద్యుడు ఆ విష్ణుమూర్తితో సమానం. ధన్వంతరి వారసులుగా రోగాలతో బాధపడే వారికి సేవ చేయాల్సిన వైద్యులు ప్రస్తుతం కార్పొరేట్లుగా వైద్యాన్ని వ్యాపారం చేశారు. ఆసుపత్రికి వెళ్లిన దగ్గర నుండి, ఆసుపత్రి నుండి బయటకు వచ్చేవరకు డాక్టర్ అపాయింట్మెంట్ నుండి, టెస్టులు, మందులు ఇలా అన్నిటితోను వ్యాపారమే చేస్తున్నారు. కార్పోరేట్ ఆస్పత్రుల్లో సామాన్యుల జేబులు గుల్ల సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే జేబులు గుల్ల అవ్వడం తప్ప, వారికి చేకూరే ప్రయోజనం పెద్దగా కనిపించడం లేదు. ఇంకా నిబద్ధతతో పని చేస్తున్న వైద్యులు ఉన్నారు, కాబట్టి సమాజంలో చాలా మంది రోగాల నుండి బయటపడి ఆరోగ్యంగా జీవిస్తున్నారు. కానీ ఇదే సమయంలో పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ కేవలం దోపిడీయే లక్ష్యంగా పెట్టుకుని ట్రీట్మెంట్ చేస్తున్న వైద్యులు కూడా లేకపోలేదు. కార్పోరేట్ వైద్యంలో ప్రతీ దానికో రేటు ఒక సామాన్యమైన వ్యక్తి అనారోగ్యంతో ఒక డాక్టర్ దగ్గరికి వెళితే, డాక్టర్ అపాయింట్మెంట్ ఫీజు ఆ డాక్టర్ కి ఉన్న పేరును బట్టి 5వందల రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు ఉంటుంది. ఇంకా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులలో అయితే 1500రూపాయల వరకు ఉంది అన్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఇక డాక్టర్ దగ్గరికి వెళ్లి చెక్ చేయించుకున్న తర్వాత, టెస్టుల పేరుతో తర్వాత దోపిడీ మొదలవుతుంది. డయాగ్నస్టిక్ సెంటర్స్ నుండి డాక్టర్ లకు కమిషన్లు డాక్టర్ రాసిన టెస్టులు చేయించుకోవాలంటే డాక్టర్ సూచించిన డయాగ్నస్టిక్ సెంటర్ కు మాత్రమే వెళ్లాలి. అక్కడ మాత్రమే టెస్టులు చేయించుకుని రావాలి. ఇక ఇలా డాక్టర్ డయాగ్నస్టిక్ సెంటర్ ను సూచించిన డయాగ్నస్టిక్ సెంటర్ నుండి డాక్టర్లకు కమిషన్ అందుతుంది. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉన్న వైద్యులు చేస్తున్న దందాలలో ఇది ఒకటి. ఫార్మా కంపెనీలతో వైద్యుల టై అప్ ఇక టెస్ట్ రిపోర్టులు వచ్చిన తర్వాత డాక్టర్ వాటిని పరిశీలించి మందులు ప్రిస్క్రైబ్ చేయాలి. ఇక ఆ మందులు డాక్టర్లు వివిధ కంపెనీలతో పెట్టుకున్న టై అప్ ఆధారంగా రాస్తారు. మెడిసిన్ యొక్క జనరిక్ రాయకుండా, పలానా టాబ్లెట్లు తీసుకోండి అని ప్రిస్క్రైబ్ చేస్తారు. ఒక్కో కంపెనీ టాబ్లెట్లు వివరీతమైన ధర ఉంటుంది. కొందరు ధనార్జనే ధ్యేయం అయిన వైద్యులు అది అవసరం లేకున్నప్పటికీ మనకు సూచిస్తారు. మందులతోనూ వైద్యుల దందా దాని ద్వారా సదరు మందుల కంపెనీల నుండి డాక్టర్లకు భారీగానే బహుమతులు అందుతాయి. ఇక ఆ మెడిసిన్స్ సదరు ఆసుపత్రిలోనే కొనుక్కోవాలి, బయట కొనుక్కుందాం అన్నా దొరకనివి రాస్తారు. ఇక డాక్టర్ గారు సూచించారని గుడ్డెద్దు చేలో పడ్డట్టు ఆయన రాసిన మందులను రోగులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రుల తీరుతో ఆరోగ్య సంక్షోభం ఇంత ఖర్చు పెట్టి సరైన వైద్యం జరిగిందా అంటే వందలో 70 మంది లేదు అని చెబుతున్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రుల తీరును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోతుందని లబోదిబోమంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల పుణ్యమా అంటూ ఆరోగ్య సంక్షోభం నెలకొందని పలువురు వాపోతున్నారు.

# మీ కంటిలో ఈ లక్షణాలు ఉన్నాయా– అసలు నిర్లక్ష్యం చేయొద్దు..!!



వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. కంటి సమస్యలతో బాధ పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. చిన్న వయసులోనే కంటి పరంగా అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే, కంటి సమస్యల్లోని కొన్ని లక్షణాలు శరీరంలోని ఇతర భాగాల పనితీరుకు సంకేతాలుగా ఉంటాయి. దీంతో.. కంటి సమస్య వచ్చిన వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆలస్యం చేయటం ద్వారా కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. కంటిలో కొన్ని లక్షణాలను మాత్రం అసలు నిర్లక్ష్యం చేయవద్దని చెబుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్లకోమా అనే సమస్య ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిదంటున్నారు నిపుణులు. ఇది కంటి నరాలను దెబ్బతీసి, చికిత్స చేయకపోతే కోలుకోలేని దృష్టి లోపానికి దారితీస్తుందని చెబుతున్నారు. గ్లకోమా దీని ప్రారంభ లక్షణాలు కనిపించవని, చాలామందిలో ఈ వ్యాధి ముదిరిపోయిన తర్వాతే బయట పడుతుందని చెబుతున్నారు. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడి దెబ్బతింటుందని, దృష్టి లోపం నెమ్మదిగా తగ్గుతుందంటున్నారు. గ్లకోమా సాధారణంగా నెమ్మదిగా, నొప్పి లేకుండా అభివృద్ధి చెందుతుంది. గ్లకోమాలో మొదట వస్తువులను పక్కల నుంచి చూసే సామర్థ్యం నెమ్మదిగా తగ్గుతుంది. కొంతమందికి దృష్టి అప్పుడప్పుడు అస్పష్టంగా లేదా మసకబారినట్లు.. నైట్?టైంలో లైట్ల చుట్టూ రంగుల వలయాలు, ముఖ్యంగా లైట్ల చుట్టూ ఇంద్రధనస్సు లాంటి కాంతి వలయాలు కనిపిస్తాయి. ఇది కంటి ఒత్తిడి పెరగడానికి ఒక సంకేతం. అదే విధంగా ఒక కంటిలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, తగ్గిన లేదా మబ్బుగా ఉన్న దృష్టి, వికారం లేదా వాంతులు, కళ్లు ఎర్రబడటం, కన్ను ఉబ్బినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కుటుంబంలో ఎవరికైనా గ్లకోమా ఉంటే, మీకు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మయోపియా ఉన్నవారికి ఓపెన్ యాంగిల్ గ్లకోమా, దూర దృష్టి ఉన్నవారికి యాంగిల్–క్లోజర్ గ్లకోమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వీటితో పాటుగా అధిక రక్తపోటు, మధుమేహం వంటి కొన్ని సమస్యల వల్ల గ్లకోమా వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. త్వరగా గుర్తించి చికిత్స తీసుకుంటే కంటిచూపు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# డయాబెటిక్ న్యూరోపతి గురించి తప్పక తెలుసుకోండి.. ఫుల్ డీటెయిల్స్ ఇవే!



భారతదేశంలో డయాబెటిక్ న్యూరోపతి చాలా మందిని ప్రభావితం చేస్తోంది. రోజు రోజుకూ డయాబెటిక్ న్యూరోపతి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే ఒక తీవ్రమైన నరాల సమస్య. దీనివల్ల నరాలకు నొప్పి, నష్టం కలుగుతుంది. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, దాని కారణాలు, లక్షణాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిక్ న్యూరోపతిపై అవగాహన చాలా అవసరం. డయాబెటిక్ న్యూరోపతికి కారణాలు చాలాకాలం పాటు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల వచ్చే సమస్య డయాబెటిక్ న్యూరోపతి. దీని కారణంగా శరీరంలోని నరాలు దెబ్బతింటాయి. రక్తంలో చక్కెరను సరిగా నియంత్రించకపోవడం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు డయాబెటిస్ న్యూరోపతికి ప్రధాన కారణాలు. డయాబెటిక్ న్యూరోపతితో బాధపడే వాళ్ళు ముందు ఈ లక్షణాలను గుర్తించి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ముందుగానే దీనిని గుర్తిస్తే సమర్థవంతంగా తగ్గించుకోవటానికి వీలవుతుంది. డయాబెటిక్ న్యూరోపతి లక్షణాలు సాధారణంగా చేతులు, కాళ్ళలో తిమ్మిర్లు, మంట లేదా నొప్పి ఉండటం వంటి లక్షణాలు గమనిస్తే డయాబెటిక్ న్యూరోపతితో బాధ పడుతున్నారని గుర్తించాలి. కొంతమందికి కండరాలు బలహీనపడటం, నడవడానికి ఇబ్బంది పడటం వంటివి కూడా ఉంటాయి. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల వాటిని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. " డయాబెటిస్ తో వచ్చే నరాల నొప్పుల నివారణ, నిర్వహణ ఇలా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం ముఖ్యంగా డయాబెటిక్ న్యూరోపతి నివారణకు చాలా ముఖ్యం. డయాబెటిస్ తో నరాల సంబంధిత సమస్యలు రాకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యం. నిరంతరం వైద్యుల సలహా తీసుకోవడం, రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవడం కూడా అవసరం' భారతదేశంలో షుగర్ వ్యాధి కేసులు పెరుగుతున్నందున, డయాబెటిస్ న్యూరోపతి కూడా చాలా ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్య గురించి అవగాహన పెంచుకోవడం వల్ల ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స అందించడం సులభమవుతుంది. పూర్తిగా నరాలకు నష్టం జరిగే దాకా చూడకుండా ఆదిలోనే జాగ్రత్త పడితే దీని నుండి బయటపడవచ్చు.

# వాము– మెంతుల్లో ఏది బెటర్?– ఓ లుక్కేయండి




ఆహారం జీర్ణం కావడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి, బరువు తగ్గడానికి వాడే వంటింటి చిట్కాలలో వాము (అజ్వైన్), మెంతకి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది బాగా ఉపయోగపడుతుంది? ఈ రెండింటి ప్రయోజనాలు, వీటిని బాగా నానబెట్టి లేదా మరిగించిన నీటిని ఎప్పుడు తాగాలి? కొవ్వును తగ్గించడానికి ఏది మంచిది అనే వాటి గురించి వివరంగా తెలుసుకుందాం. వాము వాటర్ వల్ల కలిగే ప్రయోజనాలు.. వాము జీర్ణశక్తిని మెరుగుపర్చడంలో అద్భుతంగా పని చేస్తుంది. దీన్ని నానబెట్టడం లేదా మరిగించడం ద్వారా తయారయ్యే నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ' వాములో థైమోల్ ఉంటుంది. ఇది గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని పెంచి, జీర్ణక్రియ, జీవక్రియను వేగవంతం చేస్తుంది. అలాగే అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీవక్రియ మెరుగుపడటం వల్ల శరీరం కొవ్వును సమర్థవంతంగా, తగిన మోతాదులో ఉపయోగించుకుంటుంది. ఫలితంగా శరీర బరువును తగ్గించుకోవచ్చు. ఖాళీ కడుపుతో వాము నీటిని తాగడం మంచిది. మెంతి వాటర్.. ' భారత్ కు పాకిస్థాన్ వార్నింగ్" మెంతుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఆకలిని నియంత్రించగలుగుతుంది. తద్వారా అనవసరమైన చిరుతిళ్ళను తగ్గించుకోవచ్చు. అలాగే– రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం వల్ల ప్రేగులకూ చాలా మంచిది. వాటి పనితీరు ఎంతగానో మెరుగుపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. రాత్రిపూట నానబెట్టిన మెంతిని ఉదయం తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. వాము, మెంతి నీరు రెండింటికీ వాటికవే ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. జీవక్రియ మందగించడం, అజీర్ణం లేదా తరచుగా ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడేవారికి వామునీరు బాగా పనిచేస్తుంది. దినచర్యల్లో భాగంగా చక్కెరను ఎక్కువగా తీసుకునే వారికి మెంతి నీరు చాలా బెటర్. ఈ రెండింటినీ కలిపి తీసుకోవచ్చు. చాలా మంది వాము, మెంతి నీటిని వారంలో మార్చి మార్చి తీసుకుంటుంటారు. దీనివల్ల శరీరానికి ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఈ రెండింటినీ తీసుకోవడం వల్ల అధిక ప్రోటీన్, పీచుపదార్థాలు ఉన్న సమతుల్య ఆహారం లభించినట్టవుతుంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం, తగినంత నిద్ర అవసరం. ఈ వ్యాసం సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే. అజ్వైన్, మెంతి నీరు బరువు నియంత్రణకు సహకరిస్తాయి. ఫలితాలు– దాన్ని ఉపయోగించే వ్యక్తి ఆహారపు అలవాట్లను బట్టి మారుతూ ఉంటాయి. వీటిని వాడటానికి ముందు డాక్టర్లను సంప్రదించడం మంచిది.

# బ్రౌన్ రైస్‌తో ఎవరికి ప్రయోజనం – ఏ సమయంలో తింటే మంచిది..!?



ఈ మధ్య కాలంలో ఆహారం పైన శ్రద్ధ పెరిగింది. రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ తినడం ఎక్కువైంది. రోగాల బారిన పడకుండా ఉండాలంటే అందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో దోహదం చేస్తుంది. బ్రౌన్ రైస్‌ను తింటేనే అధికంగా పోషకాలు లభిస్తాయి. దీన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించటంతో మధుమేహ వ్యాధి గ్రస్తులకు మేలు చేస్తుంది. దీంతో పాటుగా అనేక ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయి. బ్రౌన్ రైస్‌ను తింటే అందులో ఉండే మెగ్నిషియం, సెలీనియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఉండడం, తక్కువ గ్లైసీమిక ఇండెక్స్ విలువ ఉండడం కారణంగా ఈ రైస్‌ను తింటే పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో ఆహారం తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు తెల్ల అన్నంకు బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది. సాధారణ వైట్ రైస్ కన్నా బ్రౌన్ రైస్‌లో విటమిన్లు, మినరల్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఈ బ్రౌన్ రైస్‌లో అధికంగా ఉండే మెగ్నిషియం మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక క్రియలను నిర్వహిస్తుంది. నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాలను ప్రశాంతంగా మారేలా చేస్తుంది. బ్రౌన్ రైస్‌లో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథిని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక థైరాయిడ్ ఉన్నవారు బ్రౌన్ రైస్‌ను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో అనేక రకాల బి విటమిన్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతో పాటు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి.




# సూపర్ 'సుందరకాండ'.. షాక్ ఇస్తున్న లెక్కలు..!




: ఒక సినిమా బాగుంది అంటే ఆ సినిమా చూసేందుకు కచ్చితంగా ప్రేక్షకులు ముందుకొస్తారు అన్న దానికి మరో ఉదాహరణ గా నిలుస్తుంది సుందరకాండ. సినిమా రిజల్ట్ రివ్యూస్ మీద ఆధారపడి ఉందని కొందరు దర్శక నిర్మాతలు అంటారు. కానీ మంచి సినిమాను ఏ రివ్యూస్ ఆపలేవు. అలాంటి స్పెషల్ వైబ్ ఇస్తుంది సుందరకాండ. ఈ సినిమా విషయంలో మేకర్స్ ముందు నుంచి ఉన్న కాన్ఫిడెన్స్ చూసి అందరు మేకర్స్ ఇంతే కదా అనుకున్నారు. కానీ సినిమా రిలీజ్ అయ్యాక చూసి షాక్ అవుతున్నారు. సరైన టైం లో సరైన సినిమా.. నారా రోహిత్ కి సరైన టైం లో సరైన సినిమాగా సుందరకాండ వచ్చింది. ఈ సినిమాను కంప్లీట్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దిన విధానం ప్రేక్షకులకు బాగా నచ్చేసింది. అందుకే సినిమా మౌత్ టాక్ తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఎప్పుడు చెబుతున్నట్టుగానే థియేటర్ లో రిలీజైన సినిమా పరిస్థితి ఏంటన్నది సోషల్ మీడియాలో తొంగి చూస్తే చాలు మ్యాటర్ అర్ధమవుతుంది. రిలీజ్ రోజు నుంచి సుందరకాండ గురించి సోషల్ మీడియాలో పాజిటివ్ విషయాలు చర్చిస్తున్నారు. సినిమా ఎంటర్టైన్మెంట్, సత్య కామెడీ, ఇంటర్వెల్ ఇలా ప్రతి విషయం గురించి డిస్కషన్ చేస్తున్నారు. ఇవే కామన్ ఆడియన్స్ ని థియేటర్ కి వెళ్లేలా చేస్తున్నాయి. ఈ క్రమంలో సుందరకాండ తక్కువ అంచనాలతో రిలీజ్ కాగా సినిమా డే 1 వసూలు చేసిన దాని కన్నా డే 2 ఎక్కువ కలెక్షన్స్ రాబట్టింది. ఎలాగు ఈరోజు కూడా కలెక్షన్స్ బాగుండేలా ఉన్నాయి. సుందరకాండ మంచి ఎంటర్టైనర్.. ఇక నెక్స్ట్ వీకెండ్ టూ డేస్ మంచి ఎంటర్టైనర్ కాబట్టి కచ్చితంగా మూవీ లవర్స్ అంతా ఈ సినిమా చూసే ఛాన్స్ ఉంది. సో ఇలా చూస్తే డే 1 కన్నా 2 దాని కన్నా 3 ఆ తర్వాత దానికి డబుల్ ట్రిపుల్ కలెక్షన్స్ ఫోర్త్ డే అంటే సాటర్డే, సండే తెచ్చేలా ఉన్నాయి. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్ శ్రీరామరక్ష కాబట్టి సినిమా అదరగొట్టేయడం పక్కా అని చెప్పొచ్చు. సో కూల్ గా వచ్చి అదిరిపోయే హిట్ సినిమా ఇచ్చాడు నారా రోహిత్. వినాయక చవితి టార్గెట్ గా ముందు కొన్ని సినిమాలు రిలీజ్ అనుకోగా అవి రాలేదు. ఫైనల్ గా వచ్చిన సుందరకాండ సందడి బాగానే చేస్తుంది. మరి ఈ సక్సెస్ తో నారా రోహిత్ హిట్ ట్రాక్ ఎక్కినట్టే అని చెప్పొచ్చు.

# శ్రియాపై తేజ సజ్జ అలాంటి కామెంట్స్.. శ్రియ రియాక్షన్ ఏంటంటే?




తేజ సజ్జా.. బాల నటుడిగా ఇండస్ట్రీలో ఎన్నో సినిమాల్లో నటించి ప్రశాంత్ వర్మ 'జాంబిరెడ్డి' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. అంతకుముందు సమంత చేసిన బేబీ సినిమాలో కూడా కనిపించినప్పటికీ.. పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇచ్చింది మాత్రం జాంబిరెడ్డి సినిమాతోనే. ఈ సినిమా హిట్ తర్వాత ఇష్క్ నాట్ ఏ లవ్ స్టోరీ, అద్భుతం వంటి సినిమాలు చేశారు. 2023లో మళ్ళీ ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో చేసిన పాన్ ఇండియా మూవీ హనుమాన్. ఈ సినిమా భారీ హిట్ కొట్టడంతో తేజ పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. అలా హీరోగా మంచి క్రెడిట్ కొట్టేసిన ఈయన.. మే 12వ తేదీన 'మిరాయ్' అనే సినిమాతో మరోసారి మన ముందుకు రాబోతున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించి తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్లో తేజ సజ్జా శ్రియా గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. శ్రియా పై తేజ ఊహించని కామెంట్స్.. శ్రియా గురించి మాట్లాడుతుంటే.. ఆమె రియాక్షన్ చూసిన చాలా మంది జనాలు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు. మరి ఇంతకీ శ్రియా గురించి తేజ సజ్జా ఏం మాట్లాడారంటే.." శ్రియా మామ్ చాలా బిజీ షెడ్యూల్ కలిగి ఉన్నారు. పైగా ప్రస్తుతం ఆమె బాలీవుడ్.. కానీ టైం తీసుకుని మా సినిమా కోసం ఆమె నటించడం నిజంగా గ్రేట్.అయితే ఈ సినిమాలో నటించిన ప్రతి ఒక్కరు కథ,వాళ్ల పాత్రలు బాగా నచ్చి చేశారు. అలాగే చిన్న తనంలో శ్రియా మేడమ్ తో నేను బాలు, ఠాగూర్ వంటి సినిమాల్లో చేశాను. ఛత్రపతి సినిమాలో కూడా చేసినప్పటికీ శ్రియా గారితో నాకు సీన్స్ ఏమీ లేవు. మేడంకున్న బిజీ షెడ్యూల్ కి మా సినిమాలో నటించడం అంటే నిజంగా థాంక్స్ చెప్పుకోవాల్సిందే. కానీ కథ బాగా నచ్చడం వల్లే ఈ పవర్ ఫుల్ పాత్రలో చేద్దాం అని శ్రియా గారు ఇందులో నటించారు. మాతో పాటు నేపాల్, ముంబై హిమాలయాల్లో కూడా తిరిగారు.ఇందులో నటించిన ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి నటించారు కాబట్టే సినిమా అంత రియలెస్టిక్ గా కనిపిస్తోంది".. అంటూ తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు.ఇక తేజ సజ్జా శ్రియా గురించి మాట్లాడుతున్నంతసేపు ఆమె ఫన్నీ రియాక్షన్లు ఇచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. మిరాయ్ సినిమా విశేషాలు.. మిరాయ్ సినిమా విషయానికి వస్తే.. తేజ సజ్జా హీరోగా.. రితిక నాయక్ హీరోయిన్ గా.. మంచు మనోజ్ విలన్ గా.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో శ్రియా, జగపతిబాబు, జయ్ రామ్ లు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.ఈ సినిమా సెప్టెంబర్ 12న పాన్ ఇండియా రేంజ్ లో విడుదల కాబోతోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి ట్రైలర్ రిలీజ్ చేయగా ఈ ట్రైలర్ ప్రేక్షకులలో అంచనాలు పెంచేసింది.

# ది కింగ్ అండ్ వర్సటైల్ స్టార్ నాగార్జున..!



ఏఎన్నార్ నట వారసత్వాన్ని అందుకుని ఆయన కూడా లెజెండరీ యాక్టర్ గా మారి ప్రేక్షకుల మనసులు గెలిచారు అక్కినేని నాగార్జున. నేడు 66వ వసంతంలోకి అడుగు పెడుతున్నారు మన నవ యవ్వన మన్మధుడు. తెలుగు సినిమా హిస్టరీలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న యాక్టర్ కింగ్ అక్కినేని నాగార్జున. దాదాపు 4 దశాబ్దా కెరీర్ లో నటుడు, నిర్మాత, హోస్ట్ గా ఆబాల గోపాలాన్ని అలరిస్తూ వస్తున్నారు. ఇండియన్ సినిమాకు ప్రొఫెషనల్ గా, పర్సనల్ గా నాగార్జున చేస్తున్న కంట్రిబ్యూషన్ కి ఆయనకు ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతలను తెచ్చి పెట్టింది. అది మాత్రం మిస్ అవ్వకండి! నటుడిగా తొలి అడుగులు వేసింది చైల్డ్ ఆర్టిస్ట్ గా.. నాగార్జున 1961లో వెలుగు నీడలు సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా తెరంగేట్రం చేశారు. దానితో పాటు 1967లో సుడిగుండాలు సినిమాలో కూడా నటించారు. విక్రమ్ సినిమాతో లీడ్ యాక్టర్ గా టర్న్ తీసుకున్నారు నాగార్జున. అప్పటి నుంచి రీసెంట్ గా వచ్చిన కూలీ వరకు 99 సినిమాల్లో తన అభినయంతో మెప్పిస్తూ వస్తున్నారు. నాగార్జున యూఎస్ లో మాస్టర్స్.. నాగార్జున ఎడ్యుకేషన్ విషయానికి వస్తే.. ఆటో మొబైల్ ఇంజినీరింగ్ చేసిన నాగార్జున యూఎస్ లో సాన్ జోస్ స్టేట్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేశరు. అప్పట్లో ఆటో మొబైల్ ఇంజినీరింగ్ గురించి ఎవరికి తెలియదు. అలాటి టెక్నికల్ ఎడ్యుకేషన్ చేసి అప్పట్లోనే వార్తల్లో నిలిచారు నాగార్జున. ఇక సోషల్ వర్క్ లో కూడా నాగార్జున తన ఇంట్రెస్ట్ ని కొనసాగించారు. నాగార్జున హైదరాబాద్ బ్లూ క్రాస్ సొసైటీ కో ఫౌండర్ గా పనిచేశారు. అది ఒక నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్.. అమల్ అక్కినేని దానికి సంబందించిన విషయాలన్ చూస్తుంటారు. నాగార్జున 66లో కూడా యంగ్ లుక్ తో.. నాగార్జున నేడు 66 ఇయర్స్ లోకి అడుగు పెట్టారు. ఐతే ఆయన ఇప్పటికీ చాలా యంగ్ లుక్ తో అదరగొట్టేస్తారు. ఫిట్ నెస్ లో ఆయన తర్వాతే ఎవరైనా అనేలా కనిపిస్తారు. మంచి డైట్ కండీషన్స్ ఇంకా ఎర్లీ డిన్నర్స్, ఫాస్టింగ్ లాంటి యాక్టివిటీస్ నాగార్జునని నిత్య యవ్వనంగా ఉండేలా చేస్తాయి. 35 ఏళ్లుగా నాగార్జున వర్క్ అవుట్స్ చేస్తూనే ఉన్నారు. ఒక్కరోజు కూడా ఆయన వర్క్ అవుట్ చేయకుండా ఉండలేదంటే ఆయన డెడికేషన్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. బిగ్ స్టార్స్ టీవీల్లో కనిపించడానికి ఇబ్బంది పడతారు. బుల్లితెర మీద కనిపిస్తే ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావిస్తారు. కానీ టాలీవుడ్ స్టార్ అయినా మొదట టీవీలో మీలో ఎవరు కోటీశ్వరుడు షో చేసి మెప్పించారు నాగార్జున. 2014-15లో ఆ షో ద్వారా నాగార్జున ఎంతోమంది బుల్లితెర ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. బిగ్ బాస్ హోస్ట్ నాగార్జున.. ఇక ఆ తర్వాత ఇండియాస్ బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ కు కూడా నాగార్జున హోస్ట్ గా కొనసాగుతున్నారు. బిగ్ బాస్ షోలో ఆయన ఎనర్జిటిక్ హోస్టింగ్ షోని ఇష్టపడే ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. బిగ్ బాస్ సీజన్ 8 కంప్లీట్ చేసుకుని సీజన్ 9 కి రెడీ అవుతుంది. బిగ్ బాస్ సీజన్ 9 త్వరలో మొదలు కాబోతుంది. ఒకేలా సినిమాలు చేయడం కాదు ప్రయోగాలు చేస్తూ సత్తా చాటారు నాగార్జున. శివ సినిమాతో ఆయన తెలుగు సినిమాకు కొత్త టర్న్ తీసుకొచ్చారు. ఆ సినిమా తర్వాతే ఎన్నో సినిమాలు అదే ఫార్మెట్ ని ఫాలో అయ్యాయి. ఇక గీతాంజలి సినిమాతో కూడా నాగార్జున అదరగొట్టారు. కమర్షియల్ హీరో అయ్యాక కూడా అన్నమయ్య సినిమా చేసి ఆశ్చర్యపరిచారు నాగార్జున. నాగార్జున ఏంటి అన్నమయ్య ఏంటి అన్న వాళ్లకి మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తూ సినిమాలో ఆయన పర్ఫార్మెన్స్ తో సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు నాగార్జున. నాగార్జున వర్సటాలిటీ.. ఇదే కాదు రీసెంట్ గా కుబేర, కూలీ సినిమాలో కూడా తన వర్సటాలిటీ చూపించారు. హిందీ, తమిళ్ సినిమాల్లో కూడా నటించి సత్తా చాటారు నాగార్జున. నాగార్జునకు జపాన్ లో క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. జపాన్ లో ఆయన్ను నాగ్ సామ అని పిలుస్తారు. సామ అంటే గ్రేట్ రెస్పెక్ట్ అన్నమాట. నాగార్జున అంటే అక్కడి ఆడియన్స్ కు ఎంతో రెస్పెక్ట్ అందుకే నాగ్ సామ అంటూ అక్కడ ఆయన్ను పిలుస్తారు. నాగార్జున సినిమాలు అక్కడ మంచి సక్సెస్ సాధించాయి. ఆయన నటించిన శివ, బ్రహ్మాస్త్ర సూపర్ సక్సెస్ అయ్యాయి. ఈమధ్యనే మనం సినిమా జపాన్ లో రిలీజై ప్రేక్షకులను ఇంప్రెస్ చేసింది. హీరోగా సినిమాలు చేస్తూనే నిర్మాతగా కూడా నాగార్జున ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. ముఖ్యంగా ఇండస్ట్రీకి కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడంలో నాగార్జున ముందుంటారు. దాదాపు అన్నపూర్ణ స్టూడియోస్ ప్రొడక్షన్ నుంచి 40 కొత్త డైరెక్టర్స్ ని ఇంట్రడ్యూస్ చేశారు.



# కబాలి పాపతో విశాల్ ఎంగేజ్‌మెంట్

కోలీవుడ్‌లో స్టార్ హీరోలలో ఒకరైన విశాల్ వ్యక్తిగత జీవితంపై ఎప్పటినుంచో ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో దాదాపు రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోకపోవడంతో అభిమానులు తరచూ ఆయనను "ఎప్పుడు సెట్ అవుతారు?" అని ప్రశ్నించేవారు. ఇదే సమయంలో పలు హీరోయిన్లతో గాసిప్స్ వచ్చినా ఆ అవన్నీ గాలి వార్తలుగానే మిగిలాయి.ఇలాంటి సమయంలో విశాల్ తన 47వ పుట్టిన రోజు సందర్భంగా జీవితంలో ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నారు. ఆయన నటి సాయి ధన్సికతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఆగస్టు 29న జరిగిన ఈ వేడుకలో ఇరువురి కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. విశాల్ స్వయంగా సోషల్ మీడియాలో ఈ శుభవార్తను షేర్ చేయడంతో అభిమానులు, సినీ వర్గాలు విషెస్ చెబుతున్నారు.విశాల్ పుట్టినరోజు కానుకగా అభిమానులకు ఈ సర్ప్రైజ్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత. "నా జీవితంలోకి అడుగుపెట్టిన ఈ శుభకార్యంలో మీ అందరి ఆశీస్సులు కావాలి" అంటూ పోస్ట్ చేసిన, ధన్సికతో ఉన్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశాల్‌కు ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాదు, ఫ్యామిలీ లో కూడా ఒక ఎమోషనల్ మూమెంట్‌గా మారింది.ఇక సాయి ధన్సిక కెరీర్ విషయానికి వస్తే 2009లో పేరణ్మాయి సినిమా ద్వారా మొదలైంది. తరువాత అరవణ్, పరదేశి వంటి సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్ కబాలిలో ఆయన కూతురిగా నటించడం ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులకు కూడా షికారు వంటి సినిమాల ద్వారా దగ్గరయ్యారు. ఇప్పుడు విశాల్‌తో బంధం కుదుర్చుకోవడం ఆమె కెరీర్‌కే కాకుండా వ్యక్తిగత జీవితానికి కూడా కొత్త మలుపు.గత కొన్నేళ్లుగా విశాల్ ధన్సిక లవ్ స్టోరీపై ఊహాగానాలు వినిపించాయి. ఒక ఈవెంట్‌లో విశాల్ స్వయంగా ధన్సికను తన జీవిత భాగస్వామిగా ప్రకటించడంతో ఆ వార్తలు నిజమని తేలింది. అయితే నడిగర్ సంఘం భవనం పూర్తయ్యాకే పెళ్లి చేసుకుంటానని చేసిన శపథం వల్ల ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను నెరవేర్చిన విశాల్ తన మాట నిలబెట్టుకున్నారు. మొత్తం మీద విశాల్ సాయి ధన్సిక ఎంగేజ్‌మెంట్ వార్త సినీ వర్గాలలోనే కాదు, అభిమానుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. త్వరలోనే పెళ్లి తేదీ కూడా ప్రకటించనున్నారని సమాచారం.



# మా కుమార్తె ఆత్మహత్య కాదు

అల్లుడే కాల యముడు..
హేమ మృతి కేసులో తల్లిదండ్రుల కన్నీటి పర్యంత ఆరోపణలు
- హత్య కోణంలో విచారణ
న్యాయం జరిగే విధముగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలి



పెనుగొండ మండలం దొంగరావిపాలెం గ్రామంలో ఇటీవల పురుగుల మందు తాగి మృతి చెందిన వివాహిత కోన హేమ (27) సం" కేసు మలుపు తిరుగుతోంది. ఇది ఆత్మహత్య కాదు.మా బిడ్డను హత్య చేసినది అత్త మామ ఆడపడుచులు, మా బిడ్డనుబలిపశువుగా మార్చారు" అంటూ ఆమె తల్లిదండ్రులు మీడియా ముందు ఆవేదన పూతినీడి గంధదర్ పూతినీడి విశాలక్ష్మి తీవ్ర ఆరోపణలు చేశారు.హేమకు 2021 నవంబర్ 21న పెనుగొండ మండలం దొంగరావి పాలెం గ్రామం కోన వెంకటేశ్వరరావు భార్య అన్నపూర్ణ కుమారుడు కోన నాగేంద్రకి ఇచ్చి నాలుగు సంవత్సరముల క్రిందట వివాహం జరిపించాం. ఈ నాలుగు సంవత్సరములలో సంతానంకలగకపోవడంతో, భర్త నాగేంద్రతో పాటు అతని తల్లిదండ్రులుకోనవెంకటేశ్వరరావు.కోనఅన్నపూర్ణ,ఆడపడుచులు ఆమెపై మానసిక ఒత్తిడి తెచ్చినట్లు గ్రామస్తులు తల్లిదండ్రులుచెబుతున్నారు.ఈ ఒత్తిడిని తట్టుకోలేక హేమ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగినట్లు భర్త కుటుంబ సభ్యులు తెలిపారు.

తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.అయితే, హేమ తల్లిదండ్రులు ఈ వాదనను పూర్తిగా ఖండిస్తూ,మీడియాతో మాట్లాడుతూ,నవ మాసాలు మోసి, కన్న కూతురిని పెంచి, పెళ్లి వయసు వచ్చేటప్పటికి ఒకరి చేతిలో పెట్టాం. ఆమెకు కుటుంబం ఏర్పడి, అల్లుడు బాగా చూసుకుంటాడని అనుకున్నాం. కానీ అల్లుడేయముడయ్యాడు అని ఆవేదన చెందారు. అడిగిందల్లా అడిగిందల్లా ఇచ్చాం. అల్లారుముద్దుగా పెంచుకొని ఆడబిడ్డకు ఏ లోటు లేకుండా అన్ని కుమార్తెకు అల్లుడికి సమకూర్చాము కానీ మా బిడ్డ ను చంపేసి బహుమతిగా ఇచ్చాడు అల్లుడు ఇలాంటి నరహంతకులను చట్ట ప్రకారం కఠిన శిక్షించి మరో తల్లి తండ్రులకు కడుపుకోత మికల్చకుండా తక్షణమే ఈ కేసును అధికారులుమ్మురం చేసి మాకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని హేమ తల్లిదండ్రులువేడుకుంటున్నారు.పెనుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.గంగాధర్ కేసునమోదుచేసి,శవపంచనామా వీఆర్వో తో నిర్వహించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి. పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.అనంతరంకుటుంబసభ్యులకుఅప్పగించారు. మరణానికి గల ఖచ్చిత మైన కారణాలపై లోతైన దర్యాప్తు జరిపించి న్యాయం చేస్తామని తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తా అన్న పితాని



ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పెనుమంట్ర మండలం వనంపల్లి గ్రామంలో అభివృద్ధిపనులనుప్రారంభించారు. సుమారు రూ.20 లక్షల నిధులు మంజూరు చేసి, గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సి.సి. రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించారు. నెపూడిగ్గి పంచాయతీ పరిధిలో నువ్వు కూడా సమస్య తీర్చేందుకు సుమారు పది లక్షల రూపాయలతో నూతన ట్రాన్స్ఫార్మర్ పితాని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను గుర్తించి, గ్రామాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. వనంపల్లి ప్రజలకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యను శాశ్వతంగా తీర్చడం నాకు ఆనందంగా ఉంది అని తెలిపారు.గ్రామస్తులు తమ సమస్యలను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెగ్గిపూడి, వనంపల్లి,వెలంపేట, టిడిపి,జనసేన, బిజెపి, మండల స్థాయి, మార్టేరు పంచ గ్రామాల కూటమి నాయకులు, అధికారులు, మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలిజిబుల్ లిస్టులో పేరు ఉన్న అకౌంట్లోడబ్బులుపడలేనివిద్యార్థులకు. డబ్బులు జమ చేయాలి

(ఏ ఐ యస్ ఏ) జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి డిమాండ్

పెనుగొండ.: తల్లికి వందనం పేరుతో విద్యార్థులకు ఇస్తామన్న 15 వేల రూపాయలు కొంతమంది విద్యార్థులకు రాలేదని అటువంటి విద్యార్థుకు తక్షణమే ఆ డబ్బులు ఇచ్చేటట్లు చూడాలని... ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ యస్ ఏ) జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి డిమాండ్ చేశారు ఈ మేరకు ఆచంట నియోజకవర్గం పెనుగొండ లో శనివారం స్థానిక. ఎస్ వి కె పి. కళాశాల కూడలిలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో విద్యార్థులకు ఇస్తామన్న 15 వేల రూపాయలు బదులు 13 వేలే యిచ్చారని అందులో కూడా కొంతమంది విద్యార్థులకు ఎలిజిబుల్ లిస్టులో పేరు ఉన్న అకౌంట్లో డబ్బులు పడలేదని వారు తెలిపారు అటువంటి విద్యార్థులకు తక్షణమే తల్లికి వందనం పథకం పేరుతో కూటమి ప్రభుత్వం ఇస్తామన్న డబ్బులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం దాదాపు 87 లక్షల 41 వేల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అర్హత ఉందని కానీ కూటమి ప్రభుత్వం 67 లక్షల 27 వేల మంది విద్యార్థులకు మాత్రమే తల్లికి వందనం డబ్బులు జమ చేసిందని మిగిలిన దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు ఎగనామం పెట్టారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో ఏ ఐ యస్ ఏ నాయకులు ఏం సురేష్ ,బి యశ్వంత్ ,పి ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

న్యూఢిల్లీ,ఆగస్ట30: దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి.

## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న లండన్ డిప్యూటీ మేయర్ ఉదయ్

) భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామివారిని శనివారం లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఉదయ్ అరేటి దర్శించుకున్నారు. మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు.




అనంతరం ఆలయ మర్యాదలతో ఉదయ్ ను సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ లండన్ దేశంలో మన తెలుగు వారు భీమవరం వాసి డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను కూడా అధిరోహించాలన్నారు. డిప్యూటీ మేయర్ ఉదయ్ మాట్లాడుతూ లండన్లో తాము బాధ్యతలు చేపడుతున్న ప్రాంతంలో దేవాలయాలు లేవని, దేవాలయాలు ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నామని, ఎక్కడ చూసినా ఎత్తైన భవనాలే కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపిడకల రామారావు, జానపాటి మధు సుధన్ రావు, చెరుకువాడ రంగసాయి, కేవీ కృష్ణారావు, కడలి ఫణి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: :జిల్లా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శనివారం భీమవరం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో "పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ వెర్షన్ 2.0 పై (పిఎఐ 2.0) నిర్వహించిన ఒక రోజు వర్క్షాప్" కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాభివృద్ధికి 193 దేశాలు కూడుకొని ఒక సూచికను రూపొందించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక దేశాలలో కొన్ని అంశాల్లో అభివృద్ధి చెందినప్పటికీ, భారతదేశ ఆర్థికంగా మూడో స్థానంలో ఉందని తెలిపారు. సూపర్ పవర్ గా ఎదగాలంటే లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదరికం కారణంగా ఆకలి, స్త్రీ పురుష సమానత్వం, అందరికీ ప్రాథమిక విద్య, వైద్యం, తదితర అంశాలలో బేసిక్ లక్ష్యాలను పెట్టుకొని లక్ష్యసాధనకు ముందుకు వెళ్లాలన్నారు. సుస్థిర అభివృద్ధి అనేది మానవ, సామాజిక, ఆర్థిక అంశాలపై ఆధారపడి ఉందన్నారు. లక్ష్యాల సాధనకు సంబంధిత శాఖల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి మొట్టమొదటి బేస్లైన్ పంచాయతీ అభివృద్ధి సూచిక స్థానిక లక్ష్యాలను నిర్దేశించడంలో, కార్యాచరణ అంశాలను గుర్తించడంలో, కావలసిన లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించిన ఆధారాల ఆధారిత పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీని సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సూచిక గ్రామీణ భారతదేశ అవసరాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. 2025 - 26 వార్షిక ప్రణాళికలో భాగంగా నేడు నిర్వహించుకుంటున్న వర్క్ షాప్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ యొక్క అవగాహన మరియు అమలును మెరుగుపరచడానికి రూపొందించబడిన ఒక శిక్షణా కార్యక్రమం అన్నారు.




జాతీయ మరియు జిల్లా స్థాయిలో జరిగే ఈ వర్క్షాప్లు, పంచాయతీ రాజ్ సంస్థలలో పారదర్శక, డేటా ఆధారిత మరియు జవాబుదారీ పాలన కోసం డేటాను సేకరించడం మరియు అప్లోడ్ చేయడంపై ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫేస్బుక్ పోస్ట్, ఖచ్చితమైన డేటా సేకరణ, పిఎఐ పోర్టల్ వాడకం, అన్ని స్థాయిలలోని భాగస్వాముల సామర్థ్య నిర్మాణం ద్వారా స్థానిక పాలనను మెరుగుపరచడంపై దృష్టి సాధించడం జరుగుతుందన్నారు. డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల పారదర్శక, జవాబుదారీతనం, సమగ్ర అభివృద్ధి కోసం ఖచ్చితమైన, నమ్మదగిన డేటాను ఉపయోగించడం జరుగుతుందన్నారు.వర్క్ షాప్ లో జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్ రెడ్డి, డ్వామా పి.డి కే సిహెచ్ అప్పారావు, హౌసింగ్ పీడీ జి.పిచ్చయ్య, ఐ సి డి ఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి లు, డిప్యూటీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న భీమవరం మెగా రక్తదాన శిబిరం ..

జెడ్పీటీసీ జయప్రకాష్



జనసేన అదినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన భీమవరంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన జెడ్పీటీసీ గుండా జయప్రకాష్ నాయుడు తెలిపారు. శనివారం భీమవరంలోని వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భీమవరం జెపి రోడ్డులోని పాత బీజేపీ కార్యాలయం రోడ్డులోని జయప్రకాష్ క్యాంప్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి వివిధ సేవా కార్యక్రమాలతోపాటు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ కూటమి నాయకులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చల్లా రాము, కొప్పినిడి బాబీ, చింతా లక్ష్మణ్, పోకల కిశోర్, గరికిపాటి సురేష్, జాడ చిన్న, హేమంత్, కమల్, వంశీ, భీమేశ్వర్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లపై ఆపరేషన్, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం::లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో పి సి ఉ పి ఎన్ డి టి యాక్ట్ అమలు, ఏ ఆర్ టి అండ్ సరోగసి యాక్ట్ అమలుపై సమీక్షించడం జరిగింది. తొలుత గత సమావేశంలో తీసుకున్న తీర్మానాలు కార్యాచరణపై చర్చించడం జరిగినది. అనంతరం జిల్లాలో పి సి ఉ పి ఎన్ డి టి యాక్ట్ అమలు తీరులో భాగంగా స్కానింగ్ సెంటర్లు తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లు తదితర అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమాజంలో స్త్రీ, పురుష బేధం ఉండకూడదని, అన్ని రంగాల్లో స్త్రీలు ముందంజలో ఉంటున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్లో వెల్లడించిన, పరీక్షలు నిర్వహించుకునే వారు ప్రలోభ పెట్టీ ఫలితాలను తెలుసుకుంటే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని 161 స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలన్నారు. అలాగే ఏ విధమైన అనారోగ్య కారణాలు లేకుండా రెండవ కాన్పు, ఇద్దరు ఆడపిల్లలు ఉండి మూడవ కాన్పు అబార్షన్ చేయించుకున్న వారి జాబితాను క్రోడీకరించి విపులంగా సమీక్షించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అకారణ అబార్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 4 స్కానింగ్ సెంటర్లు, 4 స్కానింగ్ సెంటర్లు పునరుద్ధరణ, 6 స్కానింగ్ సెంటర్లు మార్పులు,1 స్కానింగ్ సెంటర్ రద్దుపై చర్చించి ఆమోదించడం జరిగింది. ఎ.ఆర్.టి లెవెల్ వన్ కు దరఖాస్తు చేసుకున్న రెండు సంస్థలకు అనుమతులు పై చర్చించడం జరిగినది. భీమవరం డివిజన్లో ఎనిమిది ప్రభుత్వ, 72 ప్రైవేటు మొత్తం 80 స్కానింగ్ సెంటర్లు, నరసాపురం డివిజన్లో 12 ప్రభుత్వ, 69 ప్రైవేటు మొత్తం 81 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో జూలై నెలలో 10 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025 వరకు జిల్లాలోని ఫెర్టిలిటీ సెంటర్లలో నమోదైన ఏఆర్టి అండ్ సరోగసి కేసులపై సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి, ఫాగ్సీ ప్రతినిధి డాక్టర్ నరసవాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎంవీఎస్ భద్రిరాజు, తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి రాష్ట్ర మంత్రికి వివరిస్తున్న అరుణ్ కుమార్



టెక్కలి/నిమ్మడ(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సూక్ష్మ చిన్న మధ్య తరహా శాఖ వారు వరల్డ్ బ్యాంకు సహాయంతో ఎంటర్ప్రై?నరీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ర్యాంప్ ప్రోగ్రామ్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు గా తీర్చిదిద్దడానికి యువతకు మహిళలు విజయవంతమైనటువంటి పరిశ్రమలను ఏర్పాటు చేసి అనేకులకు ఉపాధి మార్గాలను కల్పించుకునే విధంగా శిక్షణ కార్యక్రమం జరుగుతోంది. ఈ భాగంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు కి మర్యాదపూర్వకంగా కలుసుకొని త్రెడ్స్ ఐటి ప్రైవేట్ సమస్త ప్రతినిధి జి అరుణ్ కుమార్ వారికి ప్రాజెక్టును గురించి వివరిస్తూ ఆయా నియోజకవర్గాలలో శిక్షణ కేంద్రాల కొరకు వెన్యూ మొబలైజేషన్ ఇబ్బందికరంగా ఉన్నాయి గనుక సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు మంత్రివర్యులు అన్ని విధాలా సహకరిస్తామని తెలియజేశారు శిక్షణ ప్రతి ఒక్కరు కూడా ప్రతి కుటుంబం నుండి ఒక్కరైనా సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అహారోన్రాజ్ ,పవన్, గౌతమ్ నర్సింగ్ రావు పాల్గొన్నారు

## విభాగాల మధ్య సమన్వయం అవసరం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**మున్సిపల్ షాపులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు**

**బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు**





కర్నూల్ ఆగస్టు. 30నగరంలో సమస్యల పరిష్కారానికి విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి అని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు.శనివారం ఆయన పెద్ద మార్కెట్, వినాయక ఘాట్ వద్ద మున్సిపల్ దుకాణాలు, పరిసర ప్రాంతాలు, కింగ్ మార్కెట్ కమ్యూనిటీ హాల్, కిడ్స్ వరల్డ్ వద్ద డ్రైనేజీ కాలువ ఓవర్‌ఫ్లో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న షాపుల పరిస్థితిని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తరచూ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ప్రజా సేవలో బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో వ్యవహరించాలని కమిషనర్ అధికారులను సూచించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది అనిల్, సుహైల్, రాజు, మన్సూర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, పట్టణ సీఐ.



నందికొట్కూరు ఆగష్టు 30:- నందికొట్కూరు పట్టణంలో వినాయక చవితి సందర్భంగా సుబ్బారావు పేట శ్రీ గణేష్ యూత్ మోహన్ రెడ్డి,సూర్య రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మరియు విద్యా నగర్ నందు వి స్టార్స్ యూత్ సతీష్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,నందికొట్కూరు పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,నందికొట్కూరు పట్టణ ఎస్.ఐ సురేష్ మరియు పోలీస్ సిబ్బంది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్,పట్టణ సీఐ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రఘురామి రెడ్డి,కౌన్సిలర్ రావుఫ్,రవి కుమార్,కోకిల రామారెడ్డి, జూపాడు బంగ్లా జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి,నరేష్ రెడ్డి,తరుణ్ కుమార్ రెడ్డి,శ్రీ గణేష్ యూత్,వి స్టార్ యూత్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు ఆగష్టు 30గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, దేవకాంత్, వడ్డేమోహన్ పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



నందికొట్కూరు ఆగష్టు 30:-పాణ్యం యస్.ఆర్.బి.సి ఎగ్జిక్యూటివ్ కార్యాలయ నందు డి.శ్రీనివాస నాయుడు, బి.కాం. గారి ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి,కడియం వెంకటేశ్వర్లు యాదవ్,సర్వోత్తమ్ రెడ్డి,జాకీర్ హుస్సేన్, హుస్సేన్,జమీల్,వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రజా ప్రతినిధులు

**ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రజల సమస్యలుకనబడలేదా...**

**ఒక్క సీసీ రోడ్డు లేని గ్రామాలు ఉన్నాయి,**

**నిర్లక్ష్యంగా ఉన్న పిఆర్ జెఈ ని సస్పెండ్ చేయాలి..**

**సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు..**



నందికొట్కూరు ఆగష్టు 30:-జూపాడు బంగ్లా మండలంలో గ్రామాలు అభివృద్ధి చేయాల్సిన ప్రజాప్రతినిధులే నేడు అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని గ్రామాల్లో సిసి రోడ్లకు నిధులు వచ్చిన వేయలేని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,అనేక సంవత్సరాల నుండి ఇక్కడే పనిచేస్తున్న పంచాయతీరాజ్ జె ఈ రోడ్లు అభివృద్ధి చేయడంలో విఫలం చెందారని సస్పెండ్ చేయాలని,దోమల బారిన పడి డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్, తదితర విష జ్వరాలతో చిన్న పిల్లలు హాస్పిటల్ బాట పట్టారని గ్రామాల్లో ప్రజలకు ఏదైనా జరిగితే అనారోగ్యలకు గురవుతే అధికారులు పాలకులపై తిరగబడతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలను పరిశీలించారు. సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల నాయకులు మక్బూల్ బాషా రాజులతో కలిసి వారు మాట్లాడారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలో అనేక గ్రామాల్లో సిసి రోడ్లు లేక బురదమయంతో పారిశుధ్యం లోపించి దోమల బారిన పడి విషజ్వరాలు ప్రభలుతున్నాయని రోడ్లు వేయమంటే రాజకీయాలు చేస్తున్నారని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఓట్లేస్తే అభివృద్ధికి ఆటంకంగా ప్రజాప్రతినిధులు మారారన్నారు.మజారా గ్రామాలైన సిద్దేశ్వరం,భాస్కరపురం రామసముద్రం,చాబోలు తదితర మజారా గ్రామాల పట్ల పాలకులు అధికారులు తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ కనీసం వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితి ఉందని ఒక్క సీసీ రోడ్డు కూడా లేని పరిస్థితి గ్రామాల్లో ఉందని అభివృద్ధి చేయాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు..75 సంవత్సరాల స్వతంత్ర పాలనలో ఒక్క సీసీ రోడ్డు లేని గ్రామము సిద్దేశ్వరం రామసముద్రం గ్రామాలని అధికారులకు ఈ గ్రామ సమస్యలు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. రోడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల బురదమయంతో దోమల బారిన పడి విష జ్వరాలతో వైద్యశాలలో ప్రజలు చికిత్స పొందుతున్నారని నందికొట్కూరు ఎమ్మెల్యే గారు గ్రామాలను సందర్శించి అడిగిన వెంటనే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద నిధులు విడుదల చేసారని రాజకీయాలు అడ్డుపెట్టుకొని గ్రామాల్లో రోడ్లు వేయడం లేదన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామన్నారు.నిర్లక్ష్యం చేస్తే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వారన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రాజు చెంచన్న తదితరులు పాల్గొన్నారు..

## నిబంధన ప్రకారమే బార్ అండ్ రెస్టారెంట్ ఎంపిక..

నందికొట్కూరు ఆగష్టు 30:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బార్ అండ్ రెస్టారెంట్ పాలసీ 2025-2028 ప్రకారం ఎంపిక జరిగింది.కాగా నంద్యాల జిల్లా లో మొత్తం జనరల్ క్యాటగిరి క్రింద 19 బార్లు,గీతకులాలు వారికి రెండు బార్లు కేటాయించారు.అయితే ఇందులో జనరల్ క్యాటగిరి క్రింద 17 బార్లు,గీతకులాలు వారికి కేటాయించిన ఒక బార్ కు నిబంధనలు ప్రకారం నాలుగు లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు రాగా వాటికి 30.08.2025 నాడు లాటరీ పద్ధతిన నంద్యాల కలెక్టర్ ఆఫీసులో లైసెన్సులకు కేటాయించారు.కాగా నందికొట్కూరు



మున్సిపాలిటీ బార్ కు రెండు దరఖాస్తు రాగా నిబంధనలు ప్రకారం లాటరీ పద్ధతి ద్వారా లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియ చేయలేదు.అయితే ఈ బార్ ను దక్కించుకోవాలి అనుకునే ఔత్సాహికులు ఎవరైనా నిబంధనలు ప్రకారం నందికొట్కూరు మున్సిపాలిటీ జనర్ క్యాటగిరి బార్ కు దరఖాస్తులు చేసుకోవచ్చు. కావున దరఖాస్తులు సమర్పించే వారు 01.09.2025 సాయంత్రం 6 గంటల లోపు దరఖాస్తులు సమర్పించవచ్చు. 02.09.2025 ఉదయం 8:00 గంటలకు లాటరీ పద్ధతిన నంద్యాల కలెక్టర్ అఫిసులో లైసెన్సుదారుడి ఎంపిక ప్రక్రియ జరుగును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని ఒక ప్రకటనలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ తెలియచేశారు.

**కర్నూల్ విజయ డైరీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు నిత్యం ధూప దీప నైవేద్యాలతో పూజలు అందుకుంటున్న గణనాథుడు అన్నదాన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తులు .**



. ఆగస్టు 30.. కర్నూల్ నగరంలోని విజయ పాల డైరీలో ఏర్పాటుచేసిన వినాయకుడు నిత్యం నిత్యం పూజలు అందుకుంటున్నాడు. ఈ సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏ సందర్భంగా విజయ పాల డైరీ మేనేజర్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నిర్విరామంగా డైరీలోని అందరి సహకారంతో మరియు ఏజెంట్ల సహకారంతో వినాయకుని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అన్నదాన కార్యక్రమం రోజుకు ఒక దాత చొప్పున వినాయకుని నిమజ్జనం అయ్యేంతవరకు ప్రతిరోజు 500 మందికి అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఏ అవకాశాన్ని వినిగించుకొని భక్తులు గణనాథని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ మరియు జనరల్ మేనేజర్ డైరీ సిబ్బంది పాల్గొన్నారు

## పాత్రికేయ గణపతిని దర్శించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

కర్నూలు... ఆగష్టు. 30కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార శాఖ మీడియా పాయింట్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నిర్వహిస్తున్నటువంటి శేష నాగ గణపతిని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పాత్రికేయులు సమాచారాల సేకరణతో పాటు ఆధ్యాత్మికంగా గణనాథుని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి సమాజానికి మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయడం అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకరుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ కలగాలని కోరారు ఈ



కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మంజునాథ్ శ్రీనివాసులు,విద్యాసాగర్ రామకృష్ణ, ప్రసాద్, ఆసిఫ్, శ్రీనాథ్ అవినాష్ కిషోర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఏబినేజర్ చర్చిలో ఆర్టీసీ బాబు బర్డ్ వేడుక

నందికొట్కూరు ఆగష్టు 30:-బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అనుచరుడు అత్యంత సన్నిహితుడు అయినటువంటి ఆర్టీసీ బాబు పుట్టినరోజు వేడుకలు మారుతి నగర్ లో వున్నటువంటి ఏబినేజర్ చర్చిలో అట్టహాసంగా జరుపుకోవటం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏబినేజర్ చర్చ్ వ్యవస్థాపకులు బ్రదర్ జాకబ్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ముచ్చుమర్రి




భాషా, బాబు,శశాంక్,మధు,చర్చి సంఘ పెద్దలు నాగశేషులు,నాగేంద్ర,దానం, పౌలు,చరణ్ తేజ తదితరులు పాల్గొనడం జరిగింది.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com